# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 18, ఏప్రిల్ 2023 8 పేజీలు


## ప్రజలకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి



- జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్

2 లో..

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 30



## తాల్లు, ఈదుల్లో... నీరా జాతర

వివరాలు 2 లో..



- ఔషధ గుణాలు కలిగిన ఆరోగ్య ప్రధాయిని నీరా
- బార్లు, బీర్లకు దూరం, నీరా వైపు యువత ఆకర్షణ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణలో అబ్కారీ శాఖ నీరా కేఫ్‌లను ఏర్పాటు చేయనున్న తరుణంలో యువతలో దీనిపై క్రేజి ఏర్పడింది. యువత ఒకప్పుడు పబ్బుల్లో, బార్లలో వేడుకలు జరుపుకునే పద్ధతి స్వస్తి పలికి తాటి, ఈత వనాల్లోకి మారారు. దీనికి కారణం అహ్లాదకరమైన వాతావరణం ప్రకృతి రమణీయత మధ్యన తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆనందాన్ని పొందుతున్నారు. ఇది ఆరోగ్యానికి హాని చేయక పోవడం మరో కారణం.. యువత వారి జీవితాల్లో జరుపుకునే ఆనందోత్సాహాలను తమ స్నేహితులతో కలిసి ప్రకృతి రమణీయత మధ్యనే జరుపుకోవడానికి ఇష్టపడుతున్నారు.



## అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

- ఈద్గా ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, మున్సిపల్ చైర్మెన్



2 లో..

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

అన్నివర్గాల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అన్నారు. సోమవారం రోజు నూతన ఈద్గా ప్రారంభో త్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, డీఎస్పీ జీవన్ రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీలించారు.

18వ తేదిన హోంశాఖ మంత్రి మహమూద్ అలీ ( మాజీ ఉపముఖ్యమంత్రి ) ఈద్గాను ప్రారంభిస్తారని తెలిపారు.

## పోలీసులకు క్రీడా పోటీలు

2 లో..

- ప్రారంభించిన సీపీ రెమా రాజేశ్వరి
- మూడు రోజుల పాటు జరుగనున్న క్రీడలు
- జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో సందడి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

రామగుండం పోలీసు కమిషనరేట్ వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ మైదానంలో సోమవారం రోజు ఘనంగా రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి, బదావత్ సంతోష్ జిల్లా కలెక్టర్ మంచిర్యాల, పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్, ముఖ్య అతిథిలుగా హాజరై శాంతి కపోతాలను, పోలీస్ సిబ్బంది ఒలంపిక్ కాగడ చేత భూని క్రీడాజ్యోతిని తీసుకొని పరేడ్ గ్రౌండ్ చుట్టు రన్ చేశారు.

5లో...

## అధికారులు ప్రజాఫిర్యాదులపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

2 లో..



నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

ప్రజా ఫిర్యాదులో వచ్చిన దరఖాస్తులపై అధికారులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సంబంధిత శాఖ అధికారులను హెచ్చరించారు.సోమావారం రోజు జిల్లా పాలనాధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిని అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి ప్రజల వద్దనుంచి ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు.

## రోడ్ల అభివృద్ధికి అనుమతులు ఇవ్వాలి



ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

రాష్ట్రంలో పలు నియోజకవర్గాల్లో రోడ్ల అభివృద్ధికి అటవీ అనుమతులు అందేలా చూడాలని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రజా ప్రతినిధులు కోరారు.

# తాళ్లు, ఈదుల్లో నీరాజాతర

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** గ్రామీణ ప్రాంతాల్లో శ్రమైక జీవనానికి అలవాటు పడిన కర్షకులు, రైతు కూలీలు ఇతర పనివాళ్ళు పొద్దంతా కష్టించి శారీరక బడలికను మర్చిపోవడానికి తాటి, ఈత చెట్ల నుండి సహజ సిద్దంగా వచ్చినటువంటి కల్లును తాగి వారి శారీరక శ్రమను మర్చిపోయే వాళ్ళు. ఇది ఎలాంటి అనారోగ్యానికి గురి చేయకుండా జీవన ప్రమాణాన్ని కూడా పెంచుతుందని నిరూపితమైంది. ఇది అన్ని కాలాల్లోనూ లభించే ప్రకృతి సిద్ధమైన, సహజమైన సురాపానం, తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల జిల్లాలో ఉన్న అనేక గ్రామాల్లో ఉదయం, సాయంత్రం ఏ తాటి, ఈత తోపుల్లో చూసిన జన సందోహం జాతరలా కనిపిస్తోంది. ముఖ్యంగా తాటివనాలు ఎక్కువగా ఉన్న పెద్దంపేట్, సుద్దాల భీమారంలలో ఉదయం నుంచి మొదలుకొని సాయంత్రం వరకు కళ్ళు మండువాలు దగ్గర సందడి కనిపిస్తుంది. బయట దొరికే బ్రాండి, బీస్కీల కంటే ధర తక్కువ అయ్యేది ఇక్కడే అదే విధంగా ప్రకృతి ఒడిలో సేద తీరే అవకాశం ఉండడంతో పాటు ఈ పానీయం ఆరోగ్యానికి రక్షణగా తాటికల్లు నిలుస్తామని మన పూర్వీకులు నుండి వస్తున్న మాట. మద్యపానం ఆరోగ్యానికి హాని కలిగిస్తుందనే



భావనతో తాటి, ఈత కల్లుకు రోజురోజుకి ఆదరన పెరుగుతుంది. యువత తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రకృతి సిద్దంగా లభించే కమ్మని కల్లుతో సేద తీరుతున్నారు.

**-అనేక వ్యాధులను సంజీవనిగా పనిచేస్తుంది..**

ఇది జీర్ణకోశ వ్యాధులకు, కిడ్నిలో రాళ్లు ఏర్పడ్డ వారికి ఖచ్చితంగా పనిచేస్తుందని మన పెద్దలు సెలవిస్తున్నారు. పచ్చకామర్లు వచ్చిన అమ్మవారు పోసిన తెల్లకల్లు తాగించాలని డాక్టర్లు సైతం చెడుతున్నారంటే అతియోశక్తి కాదు, క్రమం తప్పకుండా తాగితే శరీరంలో ఉండే వేడిని తగ్గిస్తుందని ఇప్పటికి పెద్దలు చెబుతారు. అనేక ఆయుర్వేద మందుల్లో కొని తీసుకోవాలని వైద్యులు సూచిస్తారు. పోద్దాటి, పండుతాటి సహజ సిద్దమైన కల్లు బాలింతలకు ఆరోగ్యాన్ని ఇస్తుందని డాక్టర్లు సెలవిస్తున్నారు.

**-అన్ని కాలాల్లో లభించే సురాపానం..**

తాటికల్లు అన్ని మాసాలు లభిస్తుంది. ఒక్కో కాలంలో దీనిని ఒక్కో విధంగా పిలుస్తారు. నాపతాల్లుగాను, పరుపుతాల్లుగాను, పండుతాల్లుగాను వ్యవహరిస్తారు. డిసెంబర్ నుండి మార్చి నెల వరకు పోద్దాటి కల్లు పారుతుంది. ఈ సమయంలో గౌడలకు ఎక్కువ ఆదాయం సమకూరుతుంది. ఈ కల్లు అందరూ చాలా ఇష్టంగా తాగుతారు. ఏప్రిల్ నుండి జూలై వరకు పండుతాలు పారుతాయి. ఈ సమయంలో కూడా ఎక్కువ మొత్తంలో కల్లా అమ్ముడుపోయి గీత కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుంటారు.

**-సుర అంటే కీటకాలకు పక్షులకు కూడా ఇష్టమే...**

చెట్టుపై పారుతున్న సురను తుమ్మెదలు, చిలుకలు గెరువంకలు, అనుక రకాల కీటకాలు ఎంతో ప్రియంగా ఆస్వాదిస్తాయి. హిందూ సాంప్రదాయంలో అనేక పండుగలో దీనిని సేవిస్తారు, ఈ సురను దేవతామూర్తులకు నైవేధ్యంగా వాడుతారు. ఋషులు, మునులు ఆహారం లభించని సమయాల్లో ఈ సురను సేవించి వాళ్ళని నానుడి. సురగా ఉన్నప్పుడు తాగితే ఏ హాని ఉండదు. చెట్టుపై నుండి విప్పిన తర్వాత కొన్ని గంటలకు అది కల్లుగా మారుతుంది. అప్పుడు మాత్రమే నిషాను కలిగిస్తుంది.

# పోలీసులకు క్రీడా పోటీలు ప్రారంభించిన సీపీ రెమా రాజేశ్వరి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** రామగుండం పోలీసు కమిషనరేట్ వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ మైదానంలో సోమవారం రోజు ఘనంగా రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి, బదావత్ సంతోష్ జిల్లా కలెక్టర్ మంచిర్యాల, పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్, ముఖ్య అతిథిలుగా హాజరై శాంతికపోతాలను, అనంతరం పోలీస్ సిబ్బంది ఒలంపిక్ కాగడ చేత భూని క్రీడాజ్యోతిని



తీసుకొని పరేడ్ గ్రౌండ్ చుట్టు రన్ చేశారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. తరువాత లాంఛనంగా క్రీడలను ప్రారంభించారు. పెద్దపల్లి, మంచిర్యాల డీసీపీలు మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగాఉన్నప్పటికి సబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. ఆటల్లో గెలుపోటములనేని సహజమన్నారు. గెలుపోటములు కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. క్రీడల్లో గెలుపు కంటే పాల్గొనడం ముఖ్యమన్నారు. ఈ మూడు రోజులు జేఎన్ మైదానంతో పాటు జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియం, పీజి కాలేజీ గ్రౌండ్స్, ఇల్లందు క్లబ్‌లలో పోలీసులు క్రీడలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రం శాంతి భద్రతతో ఉందంటే అది పోలీసుల విధి నిర్వహణ ఈని, యూనిఫామ్ సర్వీస్‌లో ఉన్నటువంటి వారు 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారని, ఇతర శాఖల వారికి అన్ని రకాల సెలవు దినాలు ఉంటాయని, అన్ని రకాల పండుగలు ఉంటాయని, పోలీస్ సిబ్బందికి ఎలాంటి సెలవులు, పండుగలు ఉండవని, వారు ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉంటారని, అలాంటి నిర్విరామ విధులలో ఉన్న పోలీసులకు ఈ ఆన్వల్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్-2023 అనేది ఉత్సాహంతో పాటు ఉల్లాసాన్ని కలిగిస్తుందని, సిబ్బందికి ఎల్లప్పుడు పని ఒత్తిడి తట్టుకోవడానికి, శక్తిని ఇవ్వడానికి ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని, ఈ క్రీడల వల్ల వ్యక్తులకు, వ్యక్తులకు మధ్య ఒక మంచి బంధం ఏర్పడుతుందని అన్నారు. ఈ క్రీడలు స్నేహపూర్వకంగా వాతావరణంలో నిర్వహించడం ఎంతో అభినందనీయమని, గెలుపోటములు ఏదైనా స్ఫూర్తిగా తీసుకోవాలని, అందరూ కట్టుబడి మీ ఆటలు జరగాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రారంభమై ఆరు సంవత్సరాల కాలంలో మొదటిగా నిర్వహిస్తున్న ఈ స్పోర్ట్స్ గురించి చెప్పగానే ఇంత తక్కువ సమయంలో ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన మంచిర్యాల పెద్దపల్లి డీసీపీలకు, ఏసీపీలకు అభినందనలు తెలిపారు. మన పోలీస్ విభాగంలో విధినిర్వహణలో క్రీడలు అనేవి ఎంతో అవసరమైనవి, మనం అందరం ఎంతో కఠినమైన పరిస్థితి ఎదుర్కొనవలసి వస్తుందని, శారీరకంగా, ఈ క్రీడలు అంటేనే ఒక పండుగ వాతావరణం అని, సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహించడం వలన తమ ఆరోగ్యం శ్రద్ద పెట్టలేక పోతుంటారని, ఈ క్రీడల వలన ఆరోగ్యం ఉత్సాహం ఉంటుందని, ఉల్లాసంగా గడపడానికి తోడ్పడుతుందని, ఎన్ని చాలేంజీలు వచ్చిన కూడా సిబ్బంది ఎదుర్కోవడానికి సిబ్బంది సిద్దంగా ఉన్నారని, ఈ క్రీడలు 3 రోజులు నిర్వహిస్తున్నామని, ఇక్కడ క్రీడలలో ఓడిన గెలిచిన పండుగ వాతావరణం మాత్రమే ఉంటుంది, సిబ్బంది ఎల్లప్పుడు ఉల్లాసంగా ఉండాలని అదే ఈ క్రీడల యొక్క గొప్పదనం. సిబ్బంది నైపుణ్యంను వెలికితీయుటకు ప్రతీ సంవత్సరం కమిషనరేట్ స్థాయిలో ఈ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జోన్ మంచిర్యాల జోన్, కమిషనరేట్ అర్మ్డ్ రిజర్వుడ్, అలైడ్ వింగ్స్, సిబ్బంది జట్ల మధ్య క్రికెట్, షటిల్ బ్యాట్మెంటన్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ, తగ్గాఫర్, హైజంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావలిన్, అథెలిటిక్స్ క్రీడలు జరుగుతాయి.అన్ని ఆటలను అందరూ చక్కగా సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ గిరి ప్రసాద్, పెద్దపల్లి ఏసీపీ మహేష్, జైపూర్ ఏసీపీ నరేందర్, మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పోలీసులు ఎళ్లవేళలా అందుబాటులో ఉండాలి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ జిల్లా ప్రజలకు పోలీసులు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సి. హెచ్. ప్రవీణ్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీసులు అండగా ఉండి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి పలు ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చూడాలని, అప్పుడే ప్రజలకు పోలీసులపై నమ్మకం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకారం అందించాలని, అనుమానస్పద వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని లేదా జిల్లా వాట్సప్ నెంబర్ 8712659599కు సమాచారం తెలియజేయాలని అన్నారు.

# అన్నివర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృసిచేస్తుంది

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని చించో(బి) వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కృషి సహకారంతో నూతన ఈద్గా అభివృద్ధి నిర్మాణం పనులు చేపట్టనున్నారు. 18వ తేదిన హోంశాఖ మంత్రి మహమూద్ అలీ( మాజీ ఉపముఖ్యమంత్రి) ఈద్గాను ప్రారంభిస్తారని తెలిపారు. ముస్లిం సోదరులకు ప్రశాంతమైన వాతావరణంలో, సువిశాల ప్రదేశంలో ప్రార్థనలు జరుపుకునేలా ఈద్గా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమలో డీఎస్పీ జీవన్‌రెడ్డి, ఆర్డీవో, కమీషనర్ సివి ఎన్ రాజు, డిఈ నాగేశ్వర్‌రావు, అధికారులు, కౌన్సిలర్లు, కాంట్రాక్టర్లు తదితరులు ఉన్నారు.

# అధికారులు ప్రజాఫిర్యాదులపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా కలెక్టర్ వారి సమస్యలను ఓపిగ్గా విని, సంబంధిత అధికారులు ఆర్జీదారుని సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందులో మొత్తం 15 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా డిఆర్‌డివో, డిడబ్లువో, ఏడి సర్వేల్యాండ్‌కు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయని పేర్కొన్నారు. అనంతరం మండలాల తహసిల్దార్‌లతో మాట్లాడుతూ తమతమ గ్రామాలలోని అభివృద్ధి పనులపై ప్రతీరోజూ పర్యవేక్షించాలని, నర్సరీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే సమ్మర్‌లో స్పోర్ట్స్ ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారో వివరాలు తెలపాలని, లేబర్ మొబలైజేషన్‌లో వెనుకబడి ఉన్నామని, దానిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతీ మంగళవారం శ్యామ్‌ఘడ్ డే నిర్వహించాలని, ప్రతీ గ్రామపంచాయతీలో లైబ్రరీ ఏర్పాటుచేయాలని, తానూర్, ముధోల్‌లో రూరల్ మార్ట్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కడెంలో చేపల మార్కెట్‌కు స్థలసేకరణ ఏర్పాటుచేయాలన్నారు. మోడల్ అంగన్‌వాడీ కేంద్రంను ఎంపికచేయాలని తెలిపారు. అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామాల్లో చేరువయ్యేలా ప్రతీ ఒక్క తహసిల్దార్ కృషి చేయాలని, ప్రజాఫిర్యాదులలో వచ్చిన ఆర్జీలను పెండింగ్‌లో లేకుండా తక్షణమే పరిష్కరించాలని తహసిల్దార్‌లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి సిద్దమైన గ్రంథాలయం

కొడిమ్యాల,ప్రభాతవార్త :

ఒక మంచి పుస్తకం మంచి స్నేహితుడితో సమానం అని అంటారు. పుస్తక పఠనం చేసేవారికి సాహిత్య ప్రియు లకు పుస్తకం చదవడం ఒక అలవాటుగా ఉంటుంది. ఈ రోజుల్లో పుస్తకాలు చదివే అలవాటు తక్కువ అయి పోయింది. కొడిమ్యాలలో ఎన్నో సంవత్సరాల నుండి గ్రంథా లయం నిర్వహి స్తున్నారు. గతంలో గ్రంథాలయ భవనం శిథిలం కాగా మళ్లీ అంగడి బజారులో పునర్నిర్మించారు. గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో రూ. 25 లక్షలతో నిర్మితమవుతున్న ఈ గ్రంథాలయం ప్రారంభానికి సిద్ధమయ్యింది. దీనితో కొడిమ్యాలలో పుస్తకాలు చదివే వారికి బాధతీరినట్లే గ్రంథాలయం ఏర్పాటు కొరకు పుస్తక పఠన ప్రియులు ఎదురుచూస్తున్నారు.

# బీజేపీ కార్యకర్తల బూత్‌స్థాయి సమావేశం

**సారంగాపూర్, ప్రభాతవార్త :**



బూత్ స్వశక్తి కరణ్ అభియాన్‌లో భాగంగా ఈ రోజు సారంగాపూర్ మండలంలోని మలక్ చించోలి, బీరవెల్లి తాండ్ర, కౌట్ల, గ్రామాలలో బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సామరాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ అధికారమే లక్ష్యంగా ప్రతీ బూత్‌లు బలపరుస్తూ రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టడానికి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి చేరవేసే విధంగా కార్యకర్తలందరూ ప్రతీ ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలని, నిర్మల్ జిల్లాలో మంత్రిగారి అవినీతి పేరుకుపోతుందని, భారతీయ జనతాపార్టీ ప్రజల్లో రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని, రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ జెండా ఎగురవేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లాఅధ్యక్షులు మండల ఇంచార్జి రాచకొండ సాగర్, మండల అధ్యక్షులు కరిపె విలాస్, మండల ప్రధాన కార్యదర్శి తేజు నాయక్, జిల్లా సీనియర్ నాయకులు బరుకుంట నరేంధర్,మండల నాయకులు మైసా శేఖర్, తోకల అనిల్, దయాకర్‌రెడ్డి, మోహన్, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్‌కు సన్మానించిన మండల నాయకులు

**ముధోల్, ప్రభాతవార్త :**

లోకేశ్వరం మండలంలోని రాజేష్ తాండ గ్రామానికి చెందిన జాదవ్ రాజేష్ బాబు ఇటీవలే భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్‌గా నియమితులయ్యారు. కాగా మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఆయనను పుస్పూర్ గ్రామంలో శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్



లోలం శ్యాంసుందర్, ఎంపిపి లలిత భోజన్న, మండల బీఆర్ఎస్ కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, సింగిల్ విండో చైర్మెన్ రత్నాకర్‌రావు, సర్పంచ్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భుజంగ్‌రావు, మండల తెరాసా యూత్ అధ్యక్షులు కపిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు దిగంబర్, సోషల్ మీడియా అధ్యక్షులు బండి ప్రశాంత్, నాయకులు సుదర్శన్ రెడ్డి, సుధీర్‌రెడ్డి, సంగెమ్ సాయరెడ్డి, గన్ను సుధాకర్‌రెడ్డి, లాలు, సుధాకర్, మోహన్‌రెడ్డి, బాపురావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ లావాదేవీలపై రైతులకు అవగాహన

**ముధోల్, ప్రభాతవార్త :**

సహకార బ్యాంకులో డిపాజిట్ పథకాలపై అత్యధిక వడ్డీ లభిస్తుందని డిసిసిబి బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ పాటిల్ అన్నారు. సోమవారం తానూర్ మండలంలోని ఎల్వి గ్రామంలో తానూర్ ఏడిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో నాబార్డు వారి సౌజన్యంతో కళాజాత ప్రదర్శన ద్వారా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకులో సహకార సిరి డిపాజిట్ పథకంపై 7.25 శాతం వడ్డీ లభిస్తుందని రైతులకు సూచించారు. అనంతరం సైబర్ నేరాలు, మొబైల్ బ్యాంకింగ్, ఏఐఎం కార్డుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్వి సర్పంచ్ పోతారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ గణేష్, రైతులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ వాసులకు మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త :**



పట్టణ వాసులకు కనీస మౌళిక వసతులు కల్పిస్తూ, వారి ఇక్కట్లు దూరం చేసేందుకే విశేష కృషిచేస్తున్నామని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేంధర్ అన్నారు. స్థానిక కెఆర్‌కె కాలనీలో సోమవారం ఆయన విస్తృతంగా పర్యటించి రూ.5 లక్షలతో ఏర్పాటుచేసిన మినీ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. వార్డులలోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తంచేశారు. నూనతనంగా ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంకుల ద్వారా మక్కా మసీదు వెనుకాల నివాసముండే నిరుపేదల నీటి కష్టాలు దూరం కానున్నాయన్నారు. ఈమేరకు మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేంధర్ మాట్లాడుతూ గత పాలకుల హయాంలో నిర్లక్ష్యానికి గురైన కెఆర్‌కె కాలనీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కోట్ల రూపాయలు వెచ్చించి మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇక్కట్లను దూరం చేయాలన్న ఉద్దేశంతో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. దశాల వారీగా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు అన్నివిధాల అండగా నిలుస్తున్నామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో డిఈ తిరుపతి, ఆశన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయండి

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త :**

ఆదివాసి అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించే సంస్మరణ సభకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఆదివాసి నాయకులు పుర్క బాపురావు, అర్క ఖమ్ములు పిలుపునిచ్చారు. సోమవారం అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆదివాసి నాయకులు పుర్క బాపురావు మాట్లాడుతూ ఈనెల 20న నిర్వహించే అమరవీరుల సంస్మరణ సభకు ఆదివాసిలు,గిరిజనులు ప్రజాసంఘాలు, రాజకీయ నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు అధికసంఖ్యలో వచ్చి అమరవీరులకు నివాలులు అర్పించాలని ఆదివాసి నాయకులు అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపఇ కనక తుకారాం, రగాల్ జెండా అధ్యక్షులు తొడసం నాగోరావు, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెందూర్ పుష్పలత, సోయంరాందాస్, ఇంద్రవెల్లి తుడుందెబ్బ మండల అధ్యక్షులు జగ్నక్ భారత్, గెడెం భారత్, పుర్క చిత్రు, పెందూర్ సురేంధర్, తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్ వార్త



# అంబేద్కర్ జయంతిన హిందూ సంఘాల జెండాకు అవమానం

- ఆదిలాబాద్ జిల్లాలో హిందూ సంఘాల బంద్ ఉద్రిక్తం
- బీజేపీ నాయకుల అక్రమ అరెస్ట్‌లు
- ఆదిలాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్
- పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య తోపులాట

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :**



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజు పోలీసులకు, బీజేపీ నాయకులకు మధ్య ఉద్రిక్తతత పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ విగ్రహం ముందు హిందూ సంఘాల జెండాకు అవమానం జరిగిందంటూ జిల్లా బీజేపీ నేతలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజు బీజేపీ జిల్లా నేతలు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలుపుతున్న జిల్లా బీజేపీ అధ్యక్షులు పాయల్ శంకర్‌తోపాటు పలువురు నేతలను పోలీసులు అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో ఉద్రిక్తతత పరిస్థితలు నెలకొన్నాయి. బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్ట్‌చేశారని, అంబేద్కర్ విగ్రహం ముందు హిందూ సంఘాల జెండాకు అవకానం జరిగిందంటూ జిల్లా బీజేపీ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన తెలిపారు. హిందూ సంఘాల జెండాకు అవమానించిన వారిని అరెస్ట్‌చేయకుండా పోలీసులు బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్ట్‌చేశారని వారు ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్ట్‌చేశారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసులు అధికార పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యే జోగురామన్నకు కొమ్ముకాస్తున్నారని వారు మండిపడ్డారు. లాఅండ్ ఆర్డర్‌ను కాపాడాల్సిన పోలసులే నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. తమ హిందూ సంఘాల జెండాకు అవమానం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలువురు వ్యాపారస్థులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. జెండాను అవమానించిన వారిని అరెస్ట్‌చేయకుండా శాంతియుతంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసమని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ పోలీసులపై విరుచుకుపడ్డారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న ఒక వర్గానికి కొమ్ముకాసేవిధంగా వ్యవహరిస్తున్నాడని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పోలీసుల జులుం నశించాలంటూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బీజేపీ నేతలను మాత్రం అదుపులోకి తీసుకోవడం ఒక కుట్రగా జరుగుతుందని ఆయన అన్నారు. ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ నేతలను అక్రమంగా అరెస్ట్‌చేయడం చూస్తుంటే టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం కావాలనే పెద్ద కుట్రపన్నుతుందని పాయల్ శంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకవైపు ఆందోళన జరుగుతుండగానే పోలీసులు బీజేపీ నాయకులను అరెస్ట్‌లు చేస్తునే ఉన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి బీజేపీ నేతలు పెద్ద ఎత్తున తరలిరావడంతో పోలీసులకు, బీజేపీ నేతలకు మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హిందూ సంఘాల జెండాకు అవమానం జరిగిందంటూ, జెండాను అవమానించిన వారిని అరెస్ట్‌చేయాలని బీజేపీ నేతలు తీవ్రంగా పట్టుబట్టారు. ఇదిలా ఉంటే బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ కుమారుడిది తప్పుందంటూ పోలీసులు అకారణంగా ఇంటి నుంచి పోలీసులు వాహనంపై ఎక్కించుకుని ఊరంతా తప్పడం, పోలీసుల వాహనాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు వెంబడించడంతో అతడిని పోలీసులు తన ఇంటివద్దే దింపేశారు. ఈ అవమాన్ని భరించలేక పాయల్‌శంకర్ కుమారుడు పెట్రోల్‌పోసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడగా పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసిందే.

# మంచిర్యాల వార్త

## ఇంటింటికి సీపీఐ ప్రజాపోరు యాత్ర జయప్రదం చేయండి

**-సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



ప్రపట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఇంటింటికి సీపీఐ ప్రజాపోరు యాత్ర వాల్‌పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల తేది 18న సాయంత్రం 4 గంటలకు బెల్లంపల్లి నియోజకవర్గం ఐబి తాండూర్‌లో ప్రజాపోరు యాత్ర ప్రారంభం జరుగుతుందని, ఈ యాత్ర ప్రారంభానికి సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, ముఖ్య అతిథిలుగా వస్తున్నారని తెలిపారు. అదే విధంగా ఈ భారీ ప్రదర్శన తాండూర్ సీపీఐ పార్టీ భగత్‌సింగ్ కార్యాలయం ముందు ఉన్నా బుధవారం సంతలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది అని ఆయన పిలుపునిచ్చారు. అలాగే జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటికరణ ఆపాలి అని నూతన బొగ్గు గనుల ప్రారంభించాలి అని అదేవిధంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తదితర అంశాలపై ఈ పోరు యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. మంగళవారం రోజు జరుగబోయే కార్యక్రమాన్ని సీపీఐ పార్టీ ప్రజాసంఘాల శ్రేణులు, కార్మికులు, కర్షకులు, మేధావులు, పార్టీ సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సీపీఐ జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ, నక్క వెంకటస్వామి, డిహెచ్‌పిఎస్ నాయకులు, ఎఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణిఖని ఓపెన్‌కాస్ట్ ప్రి మాన్సూన్ ఆడిట్ కమిటి

మందమర్రి, ప్రభాతవార్త





సోమవారం రోజు మందమర్రి ఏరియాలోని కళ్యాణిఖని ఓపెన్‌కాస్ట్‌లో ప్రిమాన్సూ ఎ (ఋతుపవనాల వల్ల సంభవించే అనర్థాలు నివారణ) ఆడిట్ కమిటీ సందర్శించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ప్లాన్స్, ట్రెంచెస్, పంప్స్, సుద్దాలవాగు, వాటర్ మానిటరింగ్ పాయింట్, కాసిపేట బ్రిడ్జి, క్వారీలో డేంజరస్ సర్ఫేస్ వాటర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ అధికారి ఆర్‌జి-3 సిహెచ్ వెంకటరమణ డీజిఎం. శ్రీ పి.వి.ఎన్ పద్మరాజు ఎస్ఈ సివిల్, మందమర్రి ఏరియా సేఫ్టి ఆఫీసర్ బి.ఒదేలు, కే.కే ఓ.సి.పి ప్రాజెక్టు ఆఫీసర్ ఎల్.రమేష్, మేనేజర్ దీన్ దయాల్ ప్రసాద్ కుష్వ:, సర్వే అధికారి ప్రకాష్ పాల్గొన్నారు.

## దుబ్బగూడెం భూనిర్వాసితులను నిర్లక్ష్యం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**-బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎం.వి.గుణ**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



మందమర్రిలోని కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ మైనింగ్ వల్ల బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామం కాలగర్భంలో కలిసిపోనుండగా అక్కడి భూనిర్వాసితులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఓసీలో బ్లాస్టింగ్ వల్ల దాదాపు ప్రతి ఇంటికి పగుళ్ళు వచ్చాయని, ఎప్పుడు కూలిపోతాయో తెలియని, పెద్దనపెల్లి శివారులో లేవుట్ చేసినా ఎవరి ప్లాట్ వాళ్ళకి అలాట్ చేయకపోవడంతో అక్కడికి వెళ్ళలేని పరిస్థితి ఉందని, అసలు 203 ఇళ్ళు ఉండగా దళారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఇంకా 80 ఇళ్లను టెంపరరీగా ఏర్పాటు చేసి ప్రభుత్వ సొమ్ము కాజేస్తున్నారని, ప్లింత్ ఏరియాకి, ఓపెన్ ఏరియాకి చాలా తేడాలున్నాయని గతంలోనే కంప్లైట్ ఇచ్చినా ఎలాంటి రీసర్వే చేయకుండానే నష్టపరిహారం రావాల్సి ఉన్నా పీడిఎఫ్ వివరాలు తెలియనివట్లేదని, స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పట్టించుకోవడం లేదన్నారు. ఓటు వేసిన గ్రామస్థులకు రావాల్సిన నష్టపరిహారం ఇప్పించడం లేదని, నిర్వాసితుల ఇళ్ళు కూలీ ఏదైనా జరగారానిది జరిగితే ఎమ్మెల్యే బాధ్యత వహిస్తాడా అని, క్రొత్త జియం చొరవ చూపి గ్రామాన్ని సందర్శించి సమస్యలు పరిష్కారించాలని, లేకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ బొడ్డు వినోద, బెల్లంపల్లి నియోజకవర్గం ఇంచార్జి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు తొట్ల మల్లేష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, మంగళవారం మంచిర్యాల జిల్లాలో తలపెట్టిన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు తొట్ల మల్లేష్, కార్యదర్శి గోపతి సత్తయ్యలు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని వేంపల్లిలోని మంచిర్యాల గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక జర్నలిస్టులకు ప్రభుత్వం మొండి చేయి చూపిందని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయడంలో విఫలమైందని వారు అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కొరకు దశల వారీగా ఉద్యమాన్ని ఉదృతం చేసే దిశగా చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. నిరసన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఇళ్ల స్థలాలు, ఇళ్లు సాధించే దిశగా పోరాటం కొనసాగుతుందని ఈ కార్యక్రనికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.



## రోడ్డుపై గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా

బెజ్జూర్ ,ప్రభాతవార్త :

బెజ్జూర్ మండల కేంద్రంలో సోమ వారం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు వేతనాల కోసం ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా తమకు గత నాలుగు నెలలుగా వేతనాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ధర్నాను విరమించేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. దీంతో డీఎల్పిఓ సురేష్‌బాబు వారి వద్దకు వచ్చి ఈనెల పూర్తయ్యేలోపు అందరి వేతనాలు అందేలా చూస్తామని తెలుపడంతో ధర్నాను విరమించారు. వారి ధర్నాకు బీఎస్పి నాయకులు సల్మాన్, జీవన్ మద్దతు తెలిపారు.



## పురపాలక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త




వేసవి కాలం దృష్ట్యా పుర ప్రజలకు చల్లని త్రాగు నీరు అందించేందుకు క్యాతనపల్లి పురపాలక సంఘం కార్యాలయం ముందు సోమవారం రోజున చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ జంగం కళ, కమిషనర్ వెంకటనారాయణ, మేనేజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 19న దివ్యాంగులకు బస్ పాసులు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

క్యాతనపల్లి పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ చౌక్ గణేష్ మండపం వద్ద తేదీ 19న ఉదయం 11 గంటల నుండి 4 గంటల వరకు మంచిర్యాల డిపో ఆర్టీసీ వారిచే దివ్యాంగులకి బస్ పాసులు ఇవ్వబడును. అంగవైకల్యం 40శాతం పైన ఉన్న మూగా, చెవుడు వారు కంటి చూపు మందగించి 100శాతం ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరు. ఇందుకుగాను దివ్యాంగులు తమతో పాటు ఆధార్ కార్డు, సదరం సర్టిఫికేట్ పాస్ ఫోటో తీసుకొని వెళ్లాల్సి ఉంటుంది.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

జన్నారం,ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ఎమ్మెల్యే రేఖ శ్యామ్ నాయక్‌కు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రాన్ని అందజేశారు. జన్నారం మండలంలోని పలు గ్రామపంచాయతీలలో నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్నా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను అదేవిధంగా ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాని ఎమ్మెల్యే అజ్మారా రేఖ శ్యామ్ నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో అద్భుతమైన పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించడంలో మావంతుగా కీలకపాత్ర పోషించామని ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకొని జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు సాధించే విధంగా కృషి చేశామని ఉపాధి హామీ లాంటి ఎన్నో అదనపు పనులు చేశామని అన్నారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 4 సంవత్సరాల పాటు ప్రొబేషనరి కాలం పూర్తి అయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయడానికి జీఓ జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ప్రసాద్, శ్రీకాంత్, రమేష్, మధు, వినోద్, సరిత, సంతోష్, మల్లేష్, రమేష్, వెంకట్, లావణ్య లత, బిరావు, కళ్యాణి, విష్ణశ్రీ, సాగర్, అజయ్, జంగు, బాపురావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్
వార్త

# ప్రమాద భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ వార్డు నెం.6 కాపువాడకు చెందిన పెద్దింటి మహేష్ గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో విద్యుత్ ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబానికి తెలంగాణ విద్యుత్ సంస్థ నుండి మంజూరైన ప్రమాద భీమా రూ. 5లక్షల చెక్కును మృతుడి భార్య పెద్దింటి శ్రీ వెన్నలకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ సంస్థ నుండి మంజూరైన చెక్కు వారి కుటుంబానికి ఎంతగానో తోడ్పడుతుందని వీరి కుటుంబానికి ఎళ్లవేళలా నా వంతుగా సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ పిరిసింగుల జైచందర్, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వివి ప్రసాద్, విద్యుత్ ఏడీఈ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ ఎమ్మాజి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

రెబ్బెన ,ప్రభాతవార్త :

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో సివిల్ డీజిఎం సతీష్‌బాబుకి గోలేటిలోని సీహెచ్‌పి , రైల్వు ట్రాక్ మేయింటెనెన్స్ కార్మికులకు పెంగిండ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు అలాగే ఏరియార్స్ ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కొమురం భీం జిల్లా ఏఐటీయూసి ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ప్రతీ నెల 10వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని ఆదేశాలున్నప్పటికి , అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం ఘోరంగా విఫలమైందని అన్నారు. యాజమాన్యానికి బొగ్గు ఉత్పత్తి పై ఉన్న శ్రద్ధ కార్మికుల సంక్షేమంపై లేదన్నారు. సింగరేణికి ఇచ్చిన లాభాలను వెంటనే ప్రకటించాలని కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు 40 శాతంచెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో కార్మికులు రాజన్న, శోభన్, మహేందర్,పోచయ్యతో పాటు తదితరులు

# ప్రజలకు అందుబాటు ధరలో విజయ డైరీ పాలు

**- జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

ప్రజలకు అందుబాటు ధరలో ప్రభుత్వం డైరీ అయిన విజయ పాల డైరీ నుండి పాలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆర్‌డీఓ రాజేశంతో కలిసి విజయపాల డైరీ ధరల పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం డైరీ అయిన విజయ



పాల డైరీ 10శాతం వెన్న గల పాలను 80 రూపాయలకు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. విజయ డైరీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ముద్ర రుణాలు ఇచ్చేందుకు ఒప్పందం జరిగిందని, త్వరలోనే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్లతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం రోజుకు 2 వేల లీటర్ల పాల సేకరణ జరుగుతుందని, ఈ లక్ష్యాన్ని 5 వేల లీటర్ల వరకు పెంచి దళిత బంధు కింద పాడి పరిశ్రమను ఎంచుకున్న రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా లక్ష్యాన్ని నిర్దేశించడం జరుగుతుందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీడీ మధుసూదన్, ఎల్‌డీఎం హనుమంతరావు, విజయపాల డైరీ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పనులు వేగవంతం చేయాలి

ఆసిపాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



మన ఊరు మనబడిలో భాగంగా చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని డీఈఓ అశోక్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ గర్ల్స్ పాఠశాలలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మొదటి దశలో ఎంపికైన పాఠశాల అభివృద్ధి పనులను ఎట్టి పరిస్థితులలోను ఈ నెల ఆఖరిలో పూర్తి చేయాలని సంబంధిత శాఖల వారిని ఆదేశించారు. పాఠశాల వారిగా సమీక్ష చేస్తూ పనులు వేగవంతం కాకపోవడానికి కారణాలు తెలుసుకొని పరిష్కార మర్గాలు తెలియజేస్తూ తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సెక్టరల్ అధికారులు రాథోడ్ సుభాష్, భరత్, సత్యనారాయణమూర్తి సంబంధిత పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఎస్ఎంసీ చైర్మన్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ దేవన్న

ఉట్నూర్, ప్రభాతవార్త :

ఆదిలాబాద్ జిల్లా జైనథ్ గ్రామంలో సోమవారం రోజు గ్రామ దేవత అయినటువంటి పోచమ్మతల్లి ఆలయ నిర్మాణం చుట్టూ ఉన్న ప్రాంతాన్ని సీసీ రోడ్డు పనిని జైనథ్ గ్రామ సర్పంచ్ డి.దేవన్న ప్రారంభించారు. ఆయన వెంట వార్డు సభ్యులు, పలువురు గ్రామస్థులు ఉన్నారు.

# సంఘం అభివృద్ధికి కృషిచేస్తా

**-ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సంఘం అభివృద్ధికి కృషిచేస్తానని సిర్పూర్ ఎమ్మెల్యేకోనేరు కోనప్ప అన్నారు. సోమవారం పద్మశాలీ సేవా సంఘం నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అద్యక్షుడు కొడిక్యాల రాజమౌళి మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి కాగజ్‌నగర్ పట్టణంలో పద్మశాలీ భవనంలో ఎంతో మంది నిరుపేద పద్మశాలీ కులబంధువుల శుభ కార్యాలకు వినియోగించుచున్నామని కమిటి హాల్ ద్వారా మెరుగైన సేవలు అందించుట కొరకు భవనాన్ని అభివృద్ధి కొరకు కోటి రూపాయల ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే ద్వారా మంజూరు చేయించగలరని వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే తనవంతు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధా కార్యదర్శి వనమాల కేదారి, కోశాధికారి భోగ సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు సామల రాజయ్య, పద్మశాలీ నాయకులు గొల్లపల్లి నాగేశ్వర్‌రావు, గడదాసు మల్లయ్య, వెంకన్న, చక్రపాణి, మామిడాల రామకృష్ణ, సుదర్శన్, సత్యనారాయణ, అల్లి గురవయ్య, వాసు, రమేష్, చంద్రమౌళి, యూత్ అధ్యక్షుడు అశోక్, మహిళా అధ్యక్షురాలు పొన్న స్రవంతి, ఎనగంటి రమాదేవి, మామిడాల మమత, సిరిమల్లే మంజుల పాల్గొన్నారు.

# ఐకేపి వీఓఏల నివరధిక సమ్మె

సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండలంలోని మండల సమైక్య కార్యాలయం ఎదుట సోమవారం ఐకేపి వీఓఏల నిరవధిక సమ్మె ప్రారంభమైంది. ఈ సందర్భంగా వీఓఏల సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు జాడి అనిల్‌కుమార్ మాట్లాడుతూ మొదటి రోజు సమ్మె ప్రారంభం కావడంతో ఏపీఎం తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్ఐలకు వినతిపత్రం అందజేయడం జరిగింది. వీఓఏలకు రూ. 26 వేలు వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాంచ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిలాఙ్ల ఉపాధ్యాక్షులు అనిల్, గౌరవ అధ్యక్షులు నాగపురి పాండు మండల అధ్యక్షులు అంగాల సతీష్, ప్రధాన కార్యదర్శి బోర్‌కుట్ జయంత్, దామోదర్, జ్యోతి, దసురు, ప్రేమలత, స్వప్న, జమున, మోహన్, సాయి,అంబవతి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల అభివృద్ధికి అనుమతులు ఇవ్వాలి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :



రాష్ట్రంలో పలు నియోజకవర్గాల్లో రోడ్ల అభివృద్ధికి అటవీ అనుమతులు అందేలా చూడాలని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రజా ప్రతినిధులు కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని అరణ్య భవన్‌లో తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, పీసీసీఎఫ్ డోబ్రియల్‌తో ప్రభుత్వ విప్,చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చెన్నూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గములలో వివిధ శాఖల ద్వారా మంజూరు అయిన రోడ్ల పై చర్చించారు. అదే విదంగా అటవీ అనుమతులు రావల్సి రోడ్లకు త్వరిత గతిన అనుమతులు ఇవ్వాలని కోరారు.

# అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలి

చింతలమానేపల్లి ,ప్రభాతవార్త :



చింతలమానేపల్లి మండలంలోని వీఓఏల నిరవధిక సమ్మె నోటీస్‌లు నక్షత్ర మండలి సమైఖ్య ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీకి సోమవారం ఐకేపి వీఓఏలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఉద్యోగభద్రత కల్పించాలని, కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, ఐడీ కార్డు గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతీనెల వేతనాలు వ్యక్తిగత ఖాతాలో వేయాలని అన్నారు. తమతో అన్‌లైన్ పనులు చేయించకూడదని అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించాలని చేపడుతున్న సమ్మెను వీఓఏలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, మధుకర్, దుర్గం ఏమాజి, జ్ఞానేశ్వర్, బాపు, రాజయ్య, స్వప్న, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత దృష్ట్యా కార్మికుల పని వేళలు మార్చాలి

**-కాంట్రాక్టు కార్మిక సంఘం, సిఐటియూ బెల్లంపల్లి రీజినల్ కార్యదర్శి దూలం శ్రీనివాస్**

నస్పూర్, ప్రభాతవార్త

పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా శ్రీరాంపూర్ ఏరియాలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలని కాంట్రాక్టు కార్మిక సంఘం, సిఐటియూ బెల్లంపల్లి రీజినల్ కార్యదర్శి, దూలం శ్రీనివాస్ సింగరేణి యాజమాన్యాన్ని సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం నమోదు అవుతున్న అధిక ఉష్ణోగ్రతలతో కాంట్రాక్టు కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వేడికి, ఉక్కపోతకు తట్టుకోలేక అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యాజమాన్యం కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు. గతంలో మార్చి 2వ వారం నుంచే మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసేవారని, కానీ శ్రీరాంపూర్ ఏరియాలో ఇప్పటికి కార్మికులకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికుల గోస పట్టించుకునే నాథుడే లేదన్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు మెమోరాండం ఇచ్చినప్పటికి ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ నెల 15 నుంచి అన్ని ఏరియాల్లో కార్మికుల పని వేళలు మార్చినప్పటికి శ్రీరాంపూర్ ఏరియాలో మాత్రం పని వేళలు మార్చకపోవడం బాధాకరమన్నారు. వేడికి తట్టుకోలేక పలువురు కార్మికులు కళ్ళు తిరిగి కింద పడడం, ఆసుపత్రుల చుట్టూ తిరగడం జరుగుతుందని, సివిక్, సివిల్, నర్సరీ, పార్కులు, ఓసీలలో కార్మికుల పరిస్థితి మరి దయనీయంగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.



# అనాథ ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం


ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



అనాథ ఆడబిడ్డ వివాహానికి అదే గ్రామానికి చెందిన స్థానికులు సోమవారం పెళ్లికూతురికి వివాహ ఖర్చుల కోసం ఐదు వేల నగదును అందజేశారు. వివరాల్లోకి వెళితే ఆసిఫాబాద్ మండలంలోని బూరుగూడ గ్రామానికి చెందిన చిలారీ నానయ్య, పద్మలు కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. వారికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఈనెల 24న పెద్ద కుమార్తె వివాహం ఉండడంతో పెళ్లి ఖర్చుకు డబ్బులు లేకపోవడంతో ఆదే గ్రామానికి చెందిన గాజుల ప్రసాద్, వారి తమ్ముడు శివలు ఐదు వేల నగదు పెళ్లి కూతురుకు అందజేశారు. అదే విధంగా వివాహం రోజు కానుకలు అందజేస్తామని హామీ ఇచ్చారు. వీరి వెంట గ్రామస్థులు పూదరి శ్రీను, గజ్జెల సురేష్, మెకార్తి అరుణ్, రవి బొమ్మెన ధర్మయ్య, గోపాల్, నరేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మినర్సింహంకు డాక్టరేట్

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న డి.లక్ష్మినర్సింహంకు కాకతీయ విశ్వ విద్యాలయం తెలుగు విభాగంలో డాక్టరేట్‌ను ప్రకటించింది. లక్ష్మినర్సింహం కాకతీయ విశ్వ విద్యాలయంలో ఆచార్య ఏటూరు జ్యోతి పర్యవేక్షణలో తెలుగు దినపత్రికలు -సాహిత్యాంశాలు-అధ్యాయనం (2005-15) అనే అంశంపై పీహెచ్‌డి పూర్తిచేశారు. లక్ష్మినర్సింహం తన పరిశోధనలో భాగంగా 2005-15 మధ్య కాలంలో వెలువడిన ఆయా తెలుగు దినపత్రికలలోని సాహిత్యాంశాలలపై సమగ్ర విశ్లేషణ చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకు డాక్టరేట్‌ను ప్రధానం చేసినట్లు కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్‌ను అధ్యాపకులు అభినందించారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే

ఉట్నూర్, ప్రభాతవార్త :



ఉట్నూర్ మండలం వైస్ ఎంపిపి బాలాజీ మాతృమూర్తి లక్ష్మిబాయ్ నిన్న మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను ఖానాపూర్ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యాంనాయక్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. లక్ష్మిబాయ్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆమెవెంట పలువురు నాయకులు ఉన్నారు.

## నూతన డిపిఆర్‌వోను కలిసిన తలమడుగు రిపోర్టర్లు

ఆదిలాబాద్, ప్రభాతవార్త :



ఆదిలాబాద్ జిల్లాకి నూతన డిపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన విష్ణును సోమవారం రోజు తలమడుగు మండల ప్రెస్‌క్లబ్ రిపోర్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తలమడుగు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నీలగిరి అశోక్, ప్రధాన కార్యదర్శి శివ, వివేఖర్లు సంజీవ్, మహేంధర్, రవికాంత్, తిరుపతి, అరవింద్, సుదర్శన్‌లు ఉన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు నిలువనీడ కరువు

నేరడిగొండ, ప్రభాతవార్త :



నేరడిగొండ మండల కేంద్రంలోని ఉపాధిహామీ కూలీల కష్టాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నోచోట్ల ఉపాధిహామీ పనులు జరుగుతున్నాయి. ఇంతకు మొదలు 20 మందికి ఒకమేటిని ఉంచేవారు. ఆ మేటి కూలీలకు టెంటు, నీరు అందుబాటులో ఉంచేవారు. ఇప్పుడు అటువంటి వసతులు లేకుండా కూలీలు నీళ్లబాటిల్ వెంట తీసుకుని వెళ్తున్నారని, కానీ నీళ్లు తీసుకెళ్లినా కూడా ఉపాధిహామీ పనులు చేసి సేద తీర్చుకోవడానికి కూర్చోవడానికి నీడ కూడా లేక ఇబ్బందులు పడుతున్నారు. పనులు చేసే ప్రాంతంలో ఎండలోనే దాహం తీర్చుకుని నానా కష్టాలు పడుతున్నారు ఉపాధిహామీ కూలీలు. దీంతో వారు ఎండదెబ్బకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని కూలీలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కనీసం చేసిన పనులకు సరైన సమయంలో ఉపాధికూలీ డబ్బులు చెల్లించాలని వేడుకుంటున్నారు. ఉపాధిహామీ పనులకు వెళ్తే ఒక వారం పనిచేసిన తర్వాత ఇంకోవారం లోపల ఖాతాలో డబ్బులు పడేవి కాని ఇప్పుడు కూలీ చేసిన డబ్బుల కోసం వేచిచూడాల్సి వస్తుందని కూలీలు చెబుతున్నారు. రెండు నెలలైన కూలీ డబ్బులు ఇంతవరకు తమ ఖాతాల్లో జమకాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎంతో ఇబ్బందులు పడుతున్న తమకు కూలీ డబ్బులు వేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## సింగరేణి కార్మికుల పని వేళలు మార్చాలి

**- ఏఐటీయూసి గోలేటి బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి**

రెబ్బెన ,ప్రభాతవార్త :

వేసవి తీవ్రత అధికమవుతున్న తరుణంలో ఏఐటీయూసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తరపున గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, గని మేనేజర్ ప్రవీణ్ పాంటింగ్‌కి వినతిపత్రం అందజేశ్వారు. ఈ సందర్భంగా ఎస్. తిరుపతి మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓసీ కార్మికులకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం పని వేళలు మర్చాలని, మజ్జిక ప్యాకెట్లను ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరైన సమయంలో కార్మికులకు అందజేయాలని, ఓపీలో జనర్ మజ్దూర్ కార్మికులకు రెస్ట్ సెంటర్స్ నిర్మించాలని, చల్లటి నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి గోలేటి ఆర్గనైజింగ్ కార్యదర్శులు రెహమాన్, జగ్గయ్య, శేషు పంతులు, మారం శ్రీనివాస్, చంద్రశేఖర్, కె. కిరణ్ బాబు, ఖైరిగూడ, కార్యదర్శి దివాకర్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



రాష్ట్రంలో బారాస ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని మైనార్టీ నాయకులు తెలిపారు. సోమవారం పట్టణంలోని హడ్కో కాలనీ మైనార్టీ నాయకులు సీఎం కేసిఆర్ రంజాన్ పండుగ కానుక (బట్టలు) పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జామా మసీద్ అధ్యక్షుడు అబ్దుల్ ఫయాజ్, మైనార్టీ నాయకులు అబ్దుల్ రహమాన్, సయ్యద్ నిసార్, హకీం అన్సారి, సలం, షబ్బీర్, ఎండి అహ్మద్, ఎండి తాజ్, నజీర్, ఇమ్రాన్, సాహిద్‌హుస్సేన్, రహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మార్కెట్ కమిటి చైర్మెన్

ఉట్నూర్, ప్రభాతవార్త :



ఉట్నూర్ మండలం వైస్ ఎంపిపి ధవులే బాలాజీ మాతృమూర్తి లక్ష్మిబాయి నిన్న ఆదివారం ఉదయం 5 గంటలకు అనారోగ్యంతో మృతిచెందడంతో విషయం తెలుసుకున్న ఇంద్రవెల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ శ్రీరామ్ జాదవ్, దుర్గం ట్రస్ట్ చైర్మెన్ దుర్గంశేఖర్, బిఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్, వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సానుభూతి తెలిపారు. వారివెంట ఎంపివో మహేష్, మోహన్ యాదవ్, సూరజ్, రఘునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పథకంతో యాసంగి పంటలకు నీటి ఎద్దడి

- -నాలుగు సంవత్సరాలుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే మరికొన్ని రోజులకు పదవీకాలం పూర్తవుతుంది
- -టైంపాస్ కోసమే సమావేశానికి అధికారులు వస్తున్నారు
- -ఆవేదన చెందిన ప్రజాప్రతినిధులు



**జన్నారం, ప్రభాతవార్త**

మిషన్ భగీరథ పథకంతో యాసంగి పంటలకు నీటి ఎద్దడి కలిగిందని నాలుగు సంవత్సరాలుగా మండలంలోని సమస్యలను అధికారులకు తెలియజేసిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే వుందని సమావేశానికి అధికారులు టైంపాస్ కోసమే వస్తున్నారే తప్ప సమస్యలు పరిష్కరించటానికి కాదని ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రోజున జన్నారం మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ మాదడి సరోజన రవీందర్ రావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. నీళ్ల లేక యాసంగిలో వేసిన పొలాలు ఎండిపోతున్నాయని రైతులకు నీళ్ల అందించాలని రేండ్లగూడ సర్పంచ్ ఆశరాజ్ నీటి పారుదల శాఖ అధికారిని తెలుపగ దానితో ఆయన డ్యామ్‌లో నీటి మట్టం తక్కువగా వుండడంతో రైతులకు నీళ్ల అందించలేక పోతున్నామని తెలిపారు. డ్యామ్ నుండి మిషన్ భగీరథ పథకం ద్వారా నీరు సరఫరా చేయడంతో ఇప్పుడు రైతుల యాసంగి పంటపొలాలకు నీరు అందడం లేదని ఆశరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. డ్యామ్‌లో మిషన్ భగీరథకు లింకు పెడితే వ్యవసాయానికి నీళ్ల అందవని మీ అధికారులు అప్పుడు ప్రభుత్వానికి ఎందుకు నివేదికను సమర్పించలేదని ప్రశ్నించారు. అప్పుడు ఇక్కడి సమస్యలపై ప్రభుత్వానికి వివరిస్తే ఇప్పుడు రైతులకు నీళ్ల సమస్యల రాకుండా ఉండేదని అన్నారు. ఈ సమస్య ఒక సంవత్సరానికి ఉండేది కాదన్నారు.

# ముస్లీంలకు రంజాన్ తోఫాను అందజేసిన ఎమ్మెల్యే

**జన్నారం, ప్రభాతవార్త**



ముస్లీంలకు ఎమ్మెల్యే రేఖశ్యామ్ నాయక్ రంజాన్ తోఫాను అందజేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ముస్లీంలకు అందించే కానుకలలో భాగంగా సోమవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే అజ్మీరారేఖ శ్యామ్ నాయక్ ముస్లీంలకు తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని కులాల వారికి అండగా వుంటూ పండగల సమయంలో కానుకలు అందిస్తున్నారని షాదీ ముబారక్ పథకం ప్రవేశపెట్టి ముస్లీంలకు అండగా నిలిచారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లీంల రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు రియజోద్దీన్, వైస్ ఎంపీపీ సూతరి వినయ్, పార్టీ ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్, కో ఆప్షన్ సభ్యులు మునవర్ అలీ, పోనకల్ పిఏసిఎస్ చైర్మన్ శీలం రమేష్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి భరత్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొట్ల రాజేష్, డైరెక్టర్లు రజాక్, నర్సా గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, మల్క లక్ష్మన్, లోత్తొరె ఉప సర్పంచ్ బొడ శంకర్, కలిమ్, మౌలానా, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు టీఆర్ఎస్‌కు కాపలా కాస్తున్నారు

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్‌శంకర్**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త :**





ఇటీవల ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకున్న సంఘటనపై జిల్లా పోలీసులు తప్పుచేసిన వారిని వదిలేసి బీజేపీ పార్టీపై నిందవేయడం సమంజసం కాదని, పోలీసులు టీఆర్ఎస్ నాయకులకు అండగా నిలుస్తున్నారని ఆదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పాయల్ శంకర్ మండిపడ్డారు. శుక్రవారం రోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జయంతి రోజున ర్యాలీ తీయగా అందులో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో పాల్గొన్న యువకులపై కేసులు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు. కానీ ఆ పరిస్థితికి బాధ్యులు బీజేపీ వారని, అక్రమంగా బీజేపీ నాయకులపై కేసులు నమోదుచేసిన పోలీసుశాఖ అధికార పార్టీకి బీఆర్ఎస్‌కు తోడుగా ఉంటూ పోలీసుశాఖకి మచ్చ తీసుకొచ్చారని, జిల్లా పోలీసు అధికారుల తీరు బాగోలేదని అమాయకమైన యువకులపై కేసులు నమోదుచేసిన సందర్భంగా, దీనిని నిరసిస్తూ సోమవారం రోజు బీజేపీ ఆదిలాబాద్ జిల్లా బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, ఎమ్మెల్యేలకు తొత్తులుగా పనిచేస్తున్నారని, ఉత్సవాల్లో మత ఘర్షణలకు తెరలేపిన అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుచేస్తే ఫిర్యాదుదారులపైనే కేసు నమోదుచేసి నిర్బంధించే ప్రయత్నం చేసిన పోలీసుల స్థానిక ఎమ్మెల్యే జోగురామన్న ప్రోద్భలంతో హిందువులపై , హిందూ పండుగల ఉత్సవాలు నిర్వహిస్తున్న వారిపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి పరిస్థితిని భారతీయ జనతాపార్టీ ఎన్నటికి చూస్తూ ఊరుకోబోదని, అరెస్టులు చేసినంతమాత్రానా మా గళం ఆగదని అన్నారు. స్థానిక పోలీసులపై డీఎస్పీపై డీజీపీకి ఫిర్యాదు చేస్తామన్నారు. బీజేపీ పిలుపు మేరకు పట్టణ బంద్‌కు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ధర్నాలో జిల్లా నాయకులు కృష్ణ యాదవ్, రాజేష్, లాలమున్న, జ్యోతిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, దినేష్, మాటోలియా సుభాష్, శరత్ రాకేష్, రమేష్, రఘుపతి, కార్యకర్తలు ఉన్నారు.

## డిప్లమా కోర్సుల్లో ప్రవేశం కోసం అనాథ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

మే 9 లోపు అర్హత పరీక్ష లేకుండా శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ టెక్నికల్ శిక్షణా సంస్థలో డిప్లమా కోర్సులో ప్రవేశం కోసం అనాథ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకో వాలని జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థ హైదరాబాద్‌లో పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 2023-24 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి పూర్తి చేసిన తల్లిదండ్రులను కొల్పోయి అనాథ బాలికలు, తల్లి గానీ, తండ్రిని కొల్పోయిన బాలికలు (పాక్షిక అనాథ), నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, 3 సంవత్సరాల పాటు డిప్లమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు), మరణ ధ్రువీకరణ పత్రాలు (అనాథ బాలికలకు మాత్రమే), బోనఫైడ్, స్టడీ సర్టిఫికేట్, రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటోలతో దరఖాస్తు ఫారంనకు సంబంధిత ధ్రువ పత్రాలను జత చేసి పెద్దపల్లిలోని శ్రీనివాస థియేటర్ ఎదురుగా గల బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 9వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9032427241 నెంబర్‌కు సంప్రదించాలని జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ముమ్మరంగా కంటి వెలుగు కార్యక్రమం

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో రెండోవిడత కంటి వెలుగును ఎంపీపీ పడగల మానస సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. కంటి వెలుగును గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వైద్య పరీక్షలు చేసేఉకున్న పలువురికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాట్ల మధు, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, ఫ్యాక్స్ డైరెక్టర్ విజయేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాజిరెడ్డి, నాయకులు మాట్ల శంకర్, కొత్తపల్లి శ్రీనివాస్, బొల్గం సతీష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రషీద్, ఆఫ్రోజ్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్త జనసంద్రం...రాజన్న సన్నిధానం

**వేములవాడ, ప్రభాతవార్త :**



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి క్షేత్రం సోమవారం సందర్భంగా స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులతో భక్తజన సంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చెల్లించుకున్నారు. వేకువ జామునే పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ముస్లిం మైనారిటీలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



ముస్లిం మైనారిటీలకు సంక్షేమానికి, అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. 21వ వార్డులో రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం ముస్లిం సోదర సోదరీమణులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన నూతన బట్టలను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా మొబిన్, తహశీల్దార్ వెంకట లక్ష్మి, కౌన్సెలర్‌లు లైశెట్టి బిక్షపతి, ఫాహీదా సుల్తానా సాబీర్ కాన్, కో ఆప్షన్ ఫహీం, జిల్లా మైనారిటీ అధికారి, మున్సిపల్ సిబ్బంది, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు తదితరులున్నారు.

# భారత రాజ్యంగంపై విస్తృత ఉపన్యాసం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మధ్యాహ్నం భారత రాజ్యాంగంపై విస్తృత ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.గోపాల్ అధ్యక్షతన పొలిటికల్ సైన్స్ విభాగం అధ్యాపకురాలు కూనురాజుల సమ్మక్క ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. రిసోర్స్ పర్సన్‌గా బెల్లంపల్లి కోర్టు అడ్వకేట్ కె.పి. బాలకృష్ణ హాజరయ్యారు. భారత రాజ్యాంగం గురించి విద్యార్థులకు పలు వివరాలు తెలియజేశారు. ఆర్టికల్స్ గురించి విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కలిగి ఉండవలసిన అవసరం ఉందని తెలిపారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన



ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాల గురించి ఈ సందర్భంగా విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. భారత రాజ్యాంగంతో భవిష్యత్తు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. గోపాల్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా ఈ రోజు భారతావని ఎంత విజయవంతగా ముందుకు సాగుతుందో గుర్తు చేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాజ్యాంగ రూపకల్పన వెనుక ఉన్న శ్రమను, రాజ్యాంగం మనకు అందిస్తున్న విలువలను వివరించారు. ఈ సంద ర్భంగా విస్తృత ఉపన్యాసం ఇచ్చిన అడ్వకేట్ బాలకృష్ణ కళాశాల తరుపున అందరూ కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ విభాగానికి చెందిన అధ్యా పకులు, కళాశాల విద్యార్థిని, విద్యా ర్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు

## ... జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

ఆసిఫాబాద్ ప్రతినిధి ,ప్రభాతవార్త :

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో అర్జీదారుల నంఉడి దరఖాస్తులను స్వీకరించారు. ఆసిఫాబాద్ మండల కేంద్రానికి చెందిన కుర్సంగి దివ్య తాను గతంలో మావోయిస్టుగా పనిచేసి లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిన సమయంలో అప్పటి ప్రభుత్వం వ్యవసాయం చేసుకోవడానికి భూమిని ఇస్తామయని చెప్పిందని, ఆ భూమిని ఇప్పించడానికి కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. చింతలమానేపల్లి మండల రణవెల్లి గ్రామానికి చెందిన దోబె జలపతి తాను గతంలో కంటి సమస్య కారణంగా సదరం సర్టిఫికెట్ పొందానని, ప్రస్తుతం నరాల బలహీనత కార ణంగా రెండు కాళ్లు చచ్చుబ డిపోయి మంచానికే పరిమిత మయ్యానని, తనకు ఆర్థోవిభాగానికి రీ అసెస్మెంట్ చేసి సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణంలోని బాపునగర్ కాలనీ వాసులు తమ కాలనీలో 15 రోజుల నుండి గ్రామ పంచాయతీ నీళ్ల సరఫరా నిలిచిపోయాయని, పునరు ద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన నగోషా రవీందర్ తన ఇంటికి వెళ్లే దారిని కొందరు ఆక్రమంగా ఆక్రమించుకున్నారని ఈ విషయమై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ మండలం నజ్రూల్‌నగర్ గ్రామానికి చెందిన బిశ్వాస్ లక్ష్మి తన అమ్మమ్మకు చెందిన భూమిని తన పేరిట పట్టా మార్పిడి చేసి కొత్త పాసుబుక్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్బంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతీ దరఖాస్తు క్షుణంగా పరిశీలించి పరిష్కారం దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాల వారిగా అభివృద్ధి నివేదికలను రూపొందించాలి

## ... జిల్లా అదనపు కలెక్టర్‌చాహత్ బాజ్‌పాయి

ఆసిఫాబాద్ ప్రతినిధి ,ప్రభాతవార్త :

జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల పురోగతిపై నియోజకవర్గాల వారిగా ప్రగతి నివేదికలు రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సిపిఓ రవీందర్, ఆర్‌డీఓ రాజేశ్వర్‌లతో కలిసి జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులతో ప్రగతి నివేదికల తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2014-15 నరుండి 2022-23 వరకు ఆయా ఆర్థిక సంవత్సరాలలో నియోజక వర్గాల శాఖల అధికారులు అభివృద్ధి పనుల ఫోటోలతో కూడిన నివేదికలలో ఈ నెల 20వ తేదీలోగా రూపొ ందించి సమర్పించాలని తెలిపారు. సంక్షేమ శాఖలు 2014 నుండి 2022 వరకు పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని, నిర్ణీత గడువులోగా అన్ని ప్రగతి నివేదికలను సీపీఓ కార్యాలయంలో అందించాలని తెలిపారు. స్పష్టమైన వివరాలు, పురోగతి సంబంధిత పోటోలతో కూడిన ప్రదేశాలు, ప్రాజెక్టులు పూర్తి వివరాలలో నివేదిక రూపొందించాలని తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం ప్రదేశాలు, ప్రాజెక్టులు పూర్తి వివారలతో



నివేదిక రూపొందించాలని తెలిపారు. జిల్లా అభివృద్ధి పనులు చేపట్టాలని, సమిష్ట కృషితో జిల్లాను అన్ని రంగాలలో ముందుండే విధంగా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదిరతులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేఖాశ్యాంనాయక్

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో, కడెం మండలంలోని పేద ముస్లిం కుటుంబాలకు ఖానాపూర్ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ పండుగలను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ బతుకమ్మ, క్రిస్మస్, రంజాన్ పండుగలకు పేద ప్రజలకు బట్టలు పంపిణీ చేస్తున్నారని అన్నారు. నేడు ఖానాపూర్ పట్టణంలో ఈద్గా కోసం 2 ఎకరాలు కేటాయించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



వేస్తుందని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నిష్టతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని అన్నారు. పేదల కోసం ప్రభుత్వం అహర్నిషలు కృషిచేస్తుందని పేర్కొన్నారు. షాదీముబారక్‌తో రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్, కడెం మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ చేసి మహిళ ప్రాణాలు కాపాడిన వైద్యులు

ముధోల్, ప్రభాతవార్త :



భైంసా ఏరియా ఆసుపత్రిలో ముధోల్ మండల కేంద్రంలోని బట్టిగల్లికి చెందిన గైక్వాడ్ శోభ సోమవారం తన కూతురిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకువచ్చింది. అయితే శోభ అప్పటికప్పుడు అపస్మారక స్థితికి వెళ్లడం, గుండెపోటు రావడంతో వెంటనే అక్కడున్నవారు కేకలువేయగా భైంసా ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్ క్షణాల్లోనే ఆమె వద్దకు చేరుకుని సీపీఆర్ చేయడంతో ఆమె ప్రాణాలతో బయటపడింది. ఆసుపత్రిలో డాక్టర్ కాశీనాథ్ చికిత్సలు నిర్వహించారు. ఆమె ప్రాణాపాయం నుంచి బయటపడింది. ఇప్పుడు సురక్షితంగా ఉంది. ఈ సందర్భంగా డాక్టర్ కాశీనాథ్, డాక్టర్ మేఘన, సిబ్బంది సతీష్, రోహిదాస్‌ను ప్రతీ ఒక్కరూ అభినందిస్తున్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

## -మతాలకు అతీతంగా సంక్షేమం పథకాలు

## -ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

కన్నెపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనినన మతాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. కన్నెపల్లి మండలంలో పేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే చిన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ అన్ని రంగా లకు సముచిత స్థానం కల్పిస్తున్నారు. బతు కమ్మ పండుగ ఆడ బిడ్డలకు చీరలు, రంజాన్, క్రిస్మస్ పండుగలకు దుస్తులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అనందరం కళ్యాణలక్ష్మి



చెక్కులను పంపిణీ చేశారు. ఆడపిల్లల కళ్యాణానికి ఏ కష్టం రాకూడదనే సీఎం కేసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి పేదవారి కుటుంబాలను ఆదుకుంటానని ఎమ్మెల్యేదుర్గం చిన్నయ్య పేర్కొన్నారు. కన్నెపల్లి మండల కేంద్రంలోని 23 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా, జెడ్పిటిసి సత్యనారాయణ, మండల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

ముధోల్, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన



కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చించాల సర్పంచ్ మరిబా అన్నారు. సోమవారం ముధోల్ మండలంలోని చించాలా గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిభిరాన్ని స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచిత పరీక్షలతో పాటు అవసరమైన వారికి కంటి అద్దాలు సైతం అందిస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ సమగ్ర కంటి వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు ఆయేషా తంకీన్, ఉప సర్పంచ్ సందీప్, సా